# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - I
# నమూనా ప్రశ్నపత్రం - 2013 - 14
# తెలుగు

సమయం : $2^{1/2}$ గII

విద్యార్థి పేరు : ......................     తరగతి : 5వ తరగతి

క్రమ సంఖ్య : .......................     మార్కులు : 50

| సామర్థ్యం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | వి.ప్ర- VII | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

---

I. **చదవడం:** కింది పేరా చదవండి. ఏదేని ఐదు ప్రశ్నలు తయారు చేయండి 5x1=5 మార్కులు

1. శ్రీశైల క్షేత్రానికి దిగువగా రెండు కిలో మీటర్ల దూరంలో కృష్ణానది ప్రవహిస్తుంది. ఇక్కడ దీనిని పాతాళగంగ అంటారు. దీని పైన ఆనకట్ట నిర్మించారు. ఈ ప్రాజెక్టు ద్వారా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తున్నారు. పంటలకు నీరు అందిస్తున్నారు. ఈ క్షేత్రంలో పాల ధార, పంచ ధార అనేవి ప్రవహిస్తూ ఉంటాయి.

అ) ______________________________

ఆ) ______________________________

ఇ) ______________________________

ఈ) ______________________________

ఉ) ______________________________

2. 'మా తోట' గేయం ఆధారంగా కింది పదాలు జతపరచి రాయండి. 5x1=5 మార్కులు

| | |
|---|---|
| నిజమైన ప్రేమతో | కలుపుతీస్తాము |
| ఇరవైన కరుణతో | మురిపెంబు మాకు |
| మొగ్గ తొడిగిన నాడు | నీళ్ళు పోస్తాము |
| గాటంపు ప్రీతితో | వృద్ధి చేస్తాము |
| శ్రద్ధగా దినదినం | ఎరువు వేస్తాము |

## II. రాయడం (స్వీయరచన):

1. కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏదేని ఒకదానికి సమాధానం రాయండి. 1x5=5 మార్కులు

   అ) గోపికి ఐదు సంఘటనలు ఎదురయ్యాయి కదా! అందులో మీకు బాగా నచ్చిన సంఘటన ఏది? ఎందుకు నచ్చిందో సొంత మాటల్లో రాయండి.

   ఆ) వరి పండించే విధానాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

2. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5x2=10 మార్కులు

   అ) 'అందె వేసిన చేయి' అంటే అర్థం ఏమిటి? దీన్ని ఏ సందర్భంలో వాడతారు?

   ఆ) మీరు నాటిన పూల మొక్కలు పెరిగి పూలు పూస్తుంటే మీకు ఎలా ఉంటుందో రాయండి.

   ఇ) స్వాతంత్ర్య జెండాను ఎక్కడెక్కడ ఎగరేస్తారు?

   ఈ) మనం ఆనందంతో కూడిన కన్నీళ్ళను ఎవరికి అర్పించాలి?

   ఉ) జ్యోత్స్న లో మీకు ఏం నచ్చింది?

## III. సృజనాత్మకత: కింది ప్రశ్నలలో ఏదేని ఒకదానికి సమాధానం రాయండి.

1x5=5 మార్కులు

1. మన దేశం యొక్క గొప్పతనాన్ని తెలిపేలా నినాదాలు రాయండి.
2. కింది గేయాన్ని పొడిగించి రాయండి.

   తెలుగెంతో హాయిహాయి
   మధురంగా ఉండునోయి
   తెలుగు తల్లి బిడ్డలుగా
   పుట్టడమే భాగ్యమోయి
   త్రి లింగాల మననేల
   ..................................
   ..................................
   ....................................

3. మీ పాఠశాలలో జరుపుకునే జెండా పండుగకు మీ తల్లిదండ్రులను, గ్రామస్థులను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలను తయారుచేయండి.

## IV. పదజాలం 5x1=5 మార్కులు

కింది వాటికి తగిన సమాధానాలు రాయండి.

1. కింది పదాలను ఒకే వాక్యంలో ఉంచి సొంతవాక్యం రాయండి.

   రైతు, పండుగ, పంట

2. కింది వాక్యంలో గీత గీసిన పదం అర్థంతో వాక్యాన్ని మరలారాయండి.

   మనకు దేశానికి ఉత్తరాన ఉన్న హిమాద్రిలో గంగానది పుట్టింది.

3. కింది పదానికి వచనం మార్చి దానిని సొంత వాక్యంలో ఉపయోగించి రాయండి.

   నేతలు: ________________________________

4. కింది పదానికి ఒకటికంటే ఎక్కువ అర్థాలు (పర్యాయ పదాలు) రాయండి.

5. 'రంగు రంగుల పూలు' అనే పదంలో 'రంగు' అనేపదం తర్వాత మళ్ళీ రంగు అనేపదం వచ్చింది కదా! ఇలాంటి పదాలను ఏవైనా రెండింటిని రాయండి.

## V. భాషాంశాలు: కింది వాటికి తగిన సమాధానాలు రాయండి 5x1=5 మార్కులు

1. కింది వాక్యం ఏ కాలంలో ఉందో రాయండి.

   శ్రీనివాస్ పుస్తకం చదువుతూ ఉన్నాడు.

1. కింది వాక్యాన్ని విడదీసి రెండు వాక్యాలుగా రాయండి.

   ప్రకాశ్ బడికి వచ్చి, గోడ మీద వార్తలు రాశాడు.

   జ: ________________________________

2. కింది వాక్యంలో క్రియా పదం కింద గీతగీయండి.

   రమణ కథల పుస్తకం చదువుతూ ఉన్నాడు.

3. కింది వాక్యంలో కర్త, కర్మ, క్రియలను గుర్తించి రాయండి.

   తాబేలు కుందేలును ఓడించింది.

4. కింది వాక్యాలను చదివి సంయుక్త వాక్యంగా రాయండి.

   అనిత సంతకు వెళ్ళింది. కూరగాయలు కొన్నది.

   జ: ________________________________